కథ


# బొజ్జ బుజ్జిగాడు

భమిడిపాటి సోమయాజి

''హ్యాపీ డేస్ సినిమాకి ఓ ఎనిమిది బాల్కనీ టిక్కెట్లు ఎడ్వాన్స్ బుకింగ్‌లో తీసుకోండి'' అంది బుజ్జిగాడి భార్య లీలావతి. బుజ్జి అసలు పేరు ఆనంద్. బుజ్జి అనేది ముద్దుపేరు. ''పాపం బావగారు ఏం వెళతార్లేవే అక్కా! నేనెళ్లి తీసుకొస్తాను'' అన్నాడు లీలావతి తమ్ముడు.

''వెళ్లనీయరా! ఆ బొజ్జ కొంచమైనా కరుగుతుంది.''

ఆనంద్‌కి ఓ మోస్తరు పెద్ద బొజ్జ వుంది. అందుకే ఆఫీసులో ''బుజ్జి'' అన్న పేరు తెలిసిన  కొంతమంది ''బొజ్జగాడు'' అని ముద్దుగా పిలుస్తారు.



''ఎందుకులేవే నేను వెళతాను. అసలే కొత్త సినిమా! ఆ ఎడ్వాన్స్ బుకింగ్ చాలా రద్దీగా వుంటుంది. ఆ క్యూలో బావ బొజ్జ ఎవరైనా నొక్కేస్తారు'' అన్నాడు బుజ్జి బావమరిది.

''అంత అదృష్టమా! అలా పదిసార్లు బొజ్జ మీద నొక్కుతేనైనా ఓ నాలుగు అంగుళాలు తీస్తుందేమో!'' అంది లీలావతి.

''నా బొజ్జ నొక్కేవాడు ఈ భాగ్యనగరంలో ఎవడూ లేడు! నేనెళ్లి ఈ బొజ్జతో ఒక్క తోపు తోసానంటే పదిమంది పడిపోయి, క్యూ చెల్లాచెదురయిపోతుంది.''

''సర్లేండి! బొజ్జ బడాయిలు'' మాని సినిమా టిక్కెట్లు బుక్ చెయ్యండి.

★ ★ ★

బుజ్జిగాడు తీసుకున్న టిక్కెట్లతో బుజ్జిగాడి భార్య, బావమరిదీ, అత్తమామలూ, మరదళ్లు వెరసి ఎనమండుగురు ఆదివారం 'హేపిడేస్' సినిమాకి బయల్దేరారు.

సిటీబస్ స్టాప్‌కి వెళుతుంటే ఓ చోట రోడ్డు దాటుతుండగా బుజ్జిగాడి బొజ్జకి ఓ మోటార్ సైకిల్ హ్యాండిల్ తగిలింది. చొక్కా మూడు బటన్లు తెగిపోయాయి. ఏం చెయ్యాలో తెలీ లేదు! కొంతమంది ''సినిమా మానేసి ఇంటికి పోదాం'' అన్నారు. బుజ్జి బావమరిది, ఇంటికెళ్లి వేరే చొక్కా తెస్తానన్నాడు. ''సినిమాకి వేళ మించిపోతుందన్నారు!'' కొంతమంది.

''పెద్ద అదృష్టం. బావ బొజ్జ తగిలి, ఆ మోటార్ సైకిల్ వాడు బ్యాలన్స్ తప్పిపోయి కిందపడి చచ్చిపోలేదు!'' అన్నాడు బావమరిది.

''నిజమే.. వాడుపోతే బుజ్జిబావ జైలుకి పోయేవాడు'' అంది ఓ మరదలు.

''అమ్మో! జైలుకే! పండగలప్పుడు బొబ్బట్లు, పులిహోర జైలుకి మోసుకెళ్లలేక చచ్చేవాళ్లం!'' అంది ఇంకో మరదలు.

''జైల్లో చచ్చేటంత పనిచేయిస్తారు. నాలుగు నెలల్లో బొజ్జ సగం తీసేస్తుంది.'' అన్నాడు బావమరిది.

ఇవన్నీ వింటున్న బుజ్జి భార్యకి, తన భర్త వంటి మీద ఓ గళ్ల చొక్కాతో, '786' నెంబరుతో సగం బొజ్జ పోగొట్టుకున్నట్లు కళ్ల ముందు ఓ ఊహా చిత్రంగా కనిపించాడు.

''నిజంగా దేవుడు దయామయుడు. నేను చేసిన పూజలు ఫలించాయి. మా శ్రీ(బుజ్జి) వారి బొజ్జ సగం తీసేసాడు'' అని ఆనందంగా పైకే అంది బుజ్జిగాడి భార్య.

''ఏమిటే అక్కయ్యా! ఎక్కడి బొజ్జ అక్కడే వుంది. ఇదేం వరద నీరా? తీసేయ్యడానికి'' అంది గోదావరీ ప్రాంత అత్తవారు గల లీలావతి రెండో చెల్లెలు.

బొజ్జ విషయం తరువాత చూద్దాం! అసలు ఇప్పుడు సినిమాకి వెళ్లాలి. ఆ విషయం చూడండి అన్నారు బుజ్జిమామగారు.

''అసలీ బొజ్జ వల్ల ఎన్ని బాధలొచ్చాయి! పోనీ టక్ చేయిద్దాం! ఎలాగయితేనేం? టక్ చేయడానికి నిర్ణయించారు.

పెళ్లిచూపుల్లో 'సింహమధ్యముడు'లా వుంటే ఒప్పుకున్నాను. పెళ్లయిన పది సంవత్సరాలకే షేపులు మారిపోయాయి అంది బుజ్జి భార్య.

''ఆ నువ్వు మాత్రం హంసగమనలా వచ్చి నా హృదయం దొంగిలించలేదా? ఇప్పుడు కాళ్ల నొప్పులతో డోలాయమానంగా నడుస్తున్నావు కదా'' అన్నాడు బుజ్జి.

''సింహమధ్యముడో, గాడిద మధ్యముడో '' ముందు సినిమా మొదలవ్వకుండా థియేటర్‌కి వెళ్లే మార్గం చూడండి అంది అత్తగారు.

బుజ్జిగాడ్ని ఓ చెట్టు పక్కకి తీసుకెళ్లి టక్ చేయించి సినిమాకి నడిపిస్తున్నారు. ఇంతలో ఓ పాంథుడు ''అంత పెద్ద బొజ్జతో ఆ టక్ ఏమిటి?'' అన్నాడు.

బుజ్జిగాడి మనస్సు వికలమైపోయింది. 'గాడిదమధ్యముడు' అన్న మాట విన్నప్పట్నుంచీ చాలా బాధపడిపోతున్నాడు. నేనసలు సినిమాకు ససేమిరా రానన్నాడు.

అయితే టిక్కెట్లు అమ్ముకొని ఇంటికి వచ్చేయమన్నారు. సరేనన్నాడు. బావమరిది కూడా వెళ్లాడు. ఎవరికో అసలు ధరకే ఎనిమిది టిక్కెట్లు ఇస్తుంటే పోలీసులొచ్చి సినిమా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముతావా? పైగా 'జంటిల్‌మన్'లా ఆ టక్ ఒకటి! నువ్వు ఇతని పార్టనర్‌వా అని బావమరిదిని అడిగారు. ''మాదీ వూరు కాదు. హైదరాబాద్ చూద్దామని వచ్చాను.'' అంటూ బావమరిది ఉడాయించాడు.

థియేటర్ దగ్గర బుజ్జిగాడ్ని చాలా బాధపెట్టారు.

ఈ లోపు బావమరిది ఇంటికెళ్లి, ''బావని పోలీసులు పట్టుకున్నారా'' అని చెప్పాడు.

''కట్నం ఎక్కువ తీసుకున్నాడు'' అన్న బాధ ఇప్పటికీ మరిచిపోని మామగారు, ''ఓ సారి పోలీసులు పట్టుకుంటే ఇక వదలరు.



''పెద్ద అదృష్టం. బావ బొజ్జ తగిలి, ఆ మోటార్ సైకిల్ వాడు బ్యాలన్స్ తప్పిపోయి కిందపడి చచ్చిపోలేదు!'' అన్నాడు బావమరిది.
''నిజమే.. వాడుపోతే బుజ్జిబావ జైలుకి పోయేవాడు'' అంది ఓ మరదలు.
''అమ్మో! జైలుకే! పండగలప్పుడు బొబ్బట్లు, పులిహోర జైలుకి మోసుకెళ్లలేక చచ్చేవాళ్లం!'' అంది ఇంకో మరదలు.
''జైల్లో చచ్చేటంత పని చేయిస్తారు. నాలుగు నెలల్లో బొజ్జ సగం తీసేస్తుంది.'' అన్నాడు బావమరిది.

జైలు ఖాయం!'' అన్నాడు.

''అమ్మో!'' అని, బిగ్గరగా ఏడ్చింది బుజ్జి భార్య.

''పోన్లేవే! అక్కా ఓ ఆర్నెల్లు జైల్లు వుండి రానీ, కొంచెం బొజ్జయినా తీస్తుంది. బుజ్జి బావని నాజుగ్గా చూడాలని వుంది.'' అంది పెద్ద చెల్లెలు.''' నీ మొగుడు జైలుకి వెళితే తెలుస్తుంది. ఈ బాధ!'' అంది బుజ్జిగాడి భార్య.

''ఆc! నా మొగుడు అసలు జైలుకెందుకు వెళతాడు? ఆయనకి బొజ్జ లేదుగా!''

''ఉండండి! ఏమిటీ గొడవ! నాకో అయిదు వందలు ఇయ్యి. నేనెళ్లి బావని తీసు కొస్తాను!'' అని బయల్దేరాడు బావమరిది.

బావమరిది చాలా తెలివైనవాడు. ఓ వందరూపాయల నోటు కిందపడేసి ''సార్! ఇక్కడ ఎవరిదో వంద పడిపోయింది'' అన్నాడు పోలీసాయనతో.

''అబ్బ ఎంత నిజాయితీగలవాడ వయ్యా! చూసావా! ఈయనలా వుండాలి. కొన్నాళ్లు ఈయనతో తిరుగుపో!''అని బుజ్జి గాడ్నిపంపేసారు.

''ఈ వంద ఎవరిదో వారికే అందజే స్తాను! మీరు దీని విషయం మరిచిపొండి'' అన్నాడు వాళ్లు వెళ్లేటప్పుడు.

''ఆ వందనోటు కింద పడేసినప్పుడే దాని విషయం మరిచిపోయాను.'' అనుకు న్నాడు బుజ్జిబావమరిది.

బుజ్జిబావని ఇంటికి తీసుకొచ్చిన బావ మరిది, ''అబ్బా స్ట్రాంగ్ కాఫీ ఇమ్మంటూ'' ఫోజ్ కొట్టాడు.

ఆ అయిదు వందల్లో ఎంత మిగిలిందిరా అంటూ ఆరా తీసింది అక్క.

''ఏం మిగిలింది! ఆ అయిదువందల నోటు కిందపడేసి, బావని విడిపించుకొచ్చా ను'' అన్నాడు బావమరిది.

''వంద పడేసేడు''అని చెపితే, తీసుకెళ్లి ఆ పోలీసాయనకి అప్పజెపుతాడేమోనని కిమ్మనకుండా గమ్మున వుండిపోయాడు బుజ్జిబావ.

''అయిదు వందలు పోతే పోయాయి! ప్రతీ పండక్కి బొబ్బట్లు, పులిహోర జైలుకి మోసుకుపోవడం తప్పినందుకు సంతో షించింది బుజ్జిగాడి భార్య సతీలీలావతి.


''అసలు బావ బొజ్జవల్లే ఇంత రభస అయింది. ఓ నలభైరోజుల పాటు రోజూ రాత్రిళ్లు ఓ తిరగలి బావ బొజ్జమీద పెట్టవే అక్కా'' అన్నాడు బావమరిది.


''నాలుగొందలు తినేసి పైగా నా బొజ్జ మీద తిరగలి పెట్టమంటావా?'' అని స్వగ తంగా తిట్టుకున్నాడు బుజ్జిబావ.

''ఆc! ఇంత బొజ్జకి ఓ మండలం తిరగలి పెడితే చాలదు. తిరగలైతే ఎనభై రోజులూ, రోలైతే నలభైరోజులూ పెడితే సరిపోతుంది'' అంది బుజ్జిగాడి పెద్ద మరదలు.

''ఇక నన్ను ఆ దేవుడే కాపాడాలి''అనుకు న్నాడు బుజ్జిగాడు.

★





ఆకాశంలో గ్రహాలు ఎన్నివున్నా వెలుగునిచ్చేది సూర్యుడొక్కడే....
లోకంలో మ్యారేజ్ బ్యూరోలు ఎన్నివున్నా పెళ్లి కుదిర్చేది ''కాకతీయ'' ఒక్కటే

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999



శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com